106)బౌళి రామక్రియ/కాంభోజి

ప॥ అన నింకే మున్నది అలుగ నేమున్నది। కనుగొనలనే చూచి కరగుట గాక ॥

చ॥ నవ్వూ నవ్వూ జెల్లును నాలిసెయ జెల్లు నీకు। రవ్వగా నే మోహించి రాపైన యందుకు।
యెవ్వరితో దగవూ లిక నాడే నేను। జవ్వనాన నొంటి నేను జడియుట గాక।

చ॥ బిగియూ నమరునూ బీరాలు నమరునూ। తగవు లెంచక నిన్ను దగ్గరిన యందుకు।
జగడమూ జెల్లదూ సాదించ జెల్లదూ। మొగమోటమున నేనే ములుగుట గాక ॥

చ॥ సరసము దక్కెనూ చనవెలా నెక్కెనూ। మరగి నీ కౌగిట నేను మఱచిన యందుకు।
తెరయెత్త బనిలేదు దిష్టము శ్రీవేంకటేశ। సరుగ నీ రతిజిక్కి సత మౌట గాక ॥